# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 16 ఏప్రిల్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## 18 నుండి నామినేషన్ స్వీకరణ

### ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



ఖమ్మం ప్రతినిధి. ఏప్రిల్ 15 (నినాదం న్యూస్): ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయిం చి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామి నేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.

# పేరుకే మీ సేవ కేంద్రం...

### సేవలు మాత్రం శూన్యం.. నిర్లక్షం, నిర్లిప్తత తో ప్రజలకు అందుబాటులో లేని మీ సేవ... పట్టనట్టు చూస్తున్న అధికారులు..



**కేసముద్రం ఏప్రిల్ 15, (నినాదం న్యూస్): కేసముద్రం మండల కేంద్రంలోని ఓ మీసేవ కేంద్రం పేరుకే మీ సేవ కేంద్రం అందులో సేవలు మాత్రం శూన్యం. విద్యార్థులు రైతులు వివిధ పనుల నిమిత్తం మీసేవ కేంద్రానికి వెళ్తే అక్కడ సేవలు అందడం లేదని చెప్పడంలో వారి బాధ వర్ణనాతీతం. మీసేవ కేంద్రంలో ప్రజలకు సర్వీసు అందడం లేదని పలుమార్లు అధికారులకు మొరపెట్టిన పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు విమర్శిస్తున్నారు.**

మీసేవ కేంద్రం ఉన్న అందులో సర్వీస్ లు ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రజలు నిర్వాహకులను నిలదీస్తున్నారు. సుమారు 4 గ్రామాల ప్రజలు అందుబాటు లో వుంది కదా అని వస్తే అక్కడ ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నారు ఆ మీసేవ నిర్వాహకులు, సరే వేరే మీసేవకు వెళ్దామంటే ఫ్లై ఓవర్ మీదిని నుండి సుమారు 3 కి.మీ తిరిగి ఎండలో వెల్లల్సిన పరిస్థితి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాల్సిన మీ సేవ కేంద్రం నిరుపయోగంగా ఉండటం వెనుక అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ మండిపడుతున్నారు. మీ సేవ పై జీవనం గడిపే వారికి అవకాశం ఇస్తే మంచిగా ఉపయోగ పడేది, కానీ మీ సేవని ఏదో టైం పాస్ కి పెట్టుకునే వారికి ఇస్తే ఇలాగే వుంటున్నదని ప్రజలు అధికారుల తీరుని దుయ్య పడుచున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మీ సేవ కేంద్రం పై చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు మరి అందుకు అనుగుణంగా అధికారులు అడుగులు వేస్తారో... లేదో.... వేచి చూడాల్సిందే మరి..

### తాగునీటి సమస్య రాకుండా

## చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్



**ఖమ్మం, ఏప్రిల్ 15,( నినాదం న్యూస్):** జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ కార్యదర్శి నగరపాలక సంస్థ పరిధిలోని దానవాయిగూడెం ఫిల్టర్ బ్రెడ్ వద్ద నీటి నిల్వను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పరిశీలించారు.

02లో

### ఆత్మీయ సమ్మేళనాలలో మల్కాజ్గిరి

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత

### మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కొలన్ హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డినగర్ డివిజన్, జగద్గిరిగుట్ట డివిజన్‌లలో సంక్షేమ సంఘాలు, కులసంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

వివరాలు 3లో

### నీటి ఎద్దడి నివారణకు

## చర్యలు చేపట్టాలి

### సింగరేణి అధికారులతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



వివరాలు 4లో

## ఉపాధి నైపుణ్యాలపై ఉచిత కోర్సులు

### ఉపాధి,ఉద్యోగ రంగంలో టెక్స్ అకాడమీ వారి ముందడుగు



02లో

## మండల పర్యటనలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెనుబల్లి ఏప్రియల్ 15( నినాదం న్యూస్)** పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని రిటైర్డ్ సీఐ జన్నారెడ్డి నర్సిరెడ్డి సతీమణి విజయ అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొంది కోలుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమెను తన గృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బయ్య కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు బుక్క కృష్ణవేణి, మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా దామోదర్ రావు, వంగా విజయ కుమారి, గోగినేని రమేష్,బొర్రా కోటేశ్వరావు, చిలక బత్తుల చెన్నారావు, బొర్రా బాబు, వంగ వెంకటేశ్వరరావు, హెూదా చెన్నారావు, పసుమర్తి విశ్వనాథ్, శీలం వెంకటరెడ్డి, దొంతు మాధవరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యాత్మక గ్రామాలలో కవాతు: సిఐ రఘువీర్ రెడ్డి



**తుంగతుర్తి,ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** పాంప్లమెంట్ ఎన్నికల నిబంధనలు దృష్ట్యా తిరుమలగిరి మండల పరిధిలోని సమస్యత్మక గ్రామాలలో కేంద్ర పారా మిలిటరీ బలగాలతో కవాతు నిర్వహించినట్లు నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు.తిరుమలగిరి మండల పరిధిలోని సమ స్యాత్మక గ్రామాలుగా గుర్తించి కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకల్లో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** అచ్చంపేట నియోజకవర్గం ఐనుల్ గ్రామానికి చెందిన పాత్లావత్ హున్య కుమారుడు గోపాల్ శ్రావణి చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ వి ఎస్ ఆర్ బెన్కేట్ హాల్ రీసెప్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, శంకర్ నాయక్, సునీత, రంగారెడ్డి జిల్లా జనసేన కార్యదర్శి టైగర్ పాండు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, అచ్చంపేట స్థానిక నాయకుడు రణధీర్ నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నారాయణరెడ్డి హాజరై నూతన దంపతులని ఆశీర్వదించారు. రాజు నాయక్, కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

### - రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్



**ఖమ్మం, ఏప్రిల్ 15,( నినాదం న్యూస్):** జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ కార్యదర్శి నగరపాలక సంస్థ పరిధిలోని దానవాయిగూడెం ఫిల్టర్ బ్రెడ్ వద్ద నీటి నిల్వను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాలేరు జలాశయం నుంచి విడుదల చేసిన నీటిని త్రాగునీటి అవసరాల మేరకు వాడుకోవాలన్నారు. నీటిని వృధా కానివ్వకుండా చెక్ డ్యాం లో ఉన్న నీటిని సద్వినియోగపరచుకుంటూ నీటి కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులతో ఆయన తెలిపారు. దానవాయిగూడెం చెక్ డ్యాం కి వచ్చిన నీటిని నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా షెడ్యూల్ ప్రకారం ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రామన్నపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలకల్పనను ఆయన పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వారి స్కూల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాంతినగర్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా వసతుల కల్పన గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లకారం ట్యాంక్ బండ్ వెళ్లి ఎస్ఎస్ ట్యాంక్ లో నీటి నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్ కుమార్, మునిసిపల్ ఈఈ కృష్ణ లాల్, అధికారులు తదితరులు వున్నారు

# ఉపాధి నైపుణ్యాలపై ఉచిత కోర్సులు

### ఉపాధి,ఉద్యోగ రంగంలో టెక్స్ అకాడమీ వారి ముందడుగు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా అరోరా పి.జి. కళాశాలలో ఎంబిఎ,ఎంసిఎ, డిగ్రీ కళాశాలలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రథమ, చివరి సంవత్సరం విద్యార్థులకు టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీ సహకారంతో శిక్షణ, ఉపాధి నైపుణ్యాలపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రదోష్ చంద్ర పట్నాయక్ విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ విద్యార్థులను మంచి విద్యతో పాటు ఉపాధితో అనుసంధానం చేయడమే ఈ తరహా శిక్షణ, ఉపాధి డ్రైవ్‌ల ముఖ్య ఉద్దేశమని, తద్వారా వారు స్వయం ప్రతిపత్తితో అరోరా గ్రూప్‌కు, సమాజానికి పేరు ప్రకాశించేలా చేయాలన్నారు. శిక్షణ, ఉపాధి అందించే డ్రైవ్‌లు విద్యార్థుల ప్రకాశవం తమైన కెరీర్‌కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని, కెరీర్ ఎంపికలకు మెరుగ్గా సన్నద్ధం అవ్వాలని తెలియచేసారు. ఇట్టి కార్యక్రమాన్ని అతిథి సి.మోహన్ దాస్.కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా టెక్స్ అకాడమీ నిర్వహిస్తున్న శిక్షణ, ఉపాధి, ఉద్యోగ రంగంలో ఒక అద్భుతమైన ముందడుగు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకై ఉచిత కోర్సు శిక్షణతో పాటు టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీలో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు.ఇట్టి శిక్షణ కార్యక్రమంలో అక్షితా యాదవ్ ఇ,రాథోడ్ అంబర్ సింగ్, తివారి కిరణ్ ప్రసాద్, జవాజీ ఉజ్వల్ ఉచిత కోర్సులకు ఉద్యోగ అవకాశాలకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల, వైస్ ప్రిన్సిపాల్ సుష్మ ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్ పి.శ్వేత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మతోన్మాద పార్టీ బీజేపీని ఓడించండి: సిపిఎం




**పెనుబల్లి ఏప్రియల్ 15 (నినాదం న్యూస్)** వియం బంజర్ చలమాల సూర్యనారాయణ భవనం లో సోమవారం నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కండె సత్యం అధ్యక్షతన జరిగింది.లిఈ సమావేశం లో దేశం లో మతోన్మాద బీజేపీని అవకాశవాద శక్తుల ను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి అన్నారులి.త్యాగల కోట భువనగిరిలో ఎర్రజెండా ఎగురావేయాలని,దీని కోసం కార్యకర్తలు కృషిచేయాలనీ,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని రైతు వ్యతిరేక చట్టాలను తీసుకుని వచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ చేయాలనీ చూసిందని దీనికి వ్యతిరేకంగా రైతులు ఏడాది పాటు పోరాటంతో చట్టాలను వెనక్కి తీసుకుందాని తెలిపారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చా లని బీజేపీ ప్రభుత్వం చూస్తుం దని, దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవా లని, ప్రజలు ఈ పోరాటంలో భాగస్వా మ్యం కావాలని తెలంగాణలో బీజేపీ ప్రమాదం ముంచుకోస్తుం దని మతోన్మాద వాతావరణాన్ని సృష్టించటానికి ప్రయత్నం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారులి. బీజేపీ రాష్ట్రములో ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకూడదని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు.ఈ సమావేశం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు,మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, మండల కమిటీ సభ్యులు కండె సత్యం,నరసింహారావు, గుడిమెట్ల బాబు,భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలలో మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత

**మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కొలన్ హనుమంత రెడ్డి**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ డివిజన్, జగద్గిరిగుట్ట డివిజన్ లలో సంక్షేమ సంఘాలు, కులసంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కుల సంఘాలు,సంక్షేమ సంఘాలను శ్రీశైలం గౌడ్ కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవా ల్సిన బాధ్యత సంక్షేమ సంఘాలపై ఉన్నదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండ్రు శోభా రాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కందాడి జ్యోష్ణ శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు ఆర్ లక్ష్మీ, బి బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీని వాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జులు జిల్లా నాయకులు డివిజన్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్.ఎస్.యు. ఐ, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, పలు సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# చిత్తారమ్మ దేవి జాతరకు హాజరైన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** దుండిగల్ మున్సిపాలిటీ దొమ్మర పోచంపల్లి లో కోళ్ల వీరేశం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిత్తారమ్మ దేవి జాతరకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారిని కొలవడం ద్వారా చీడపీడలు తొలగడమే కాక అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. కార్యక్రమం లో దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కొల్తూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం

- **జయప్రదం చేయండి ఎమ్మెల్యే బిఎల్ఆర్**
- **మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, వెంకటరెడ్డి, సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిల రాక**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 15(నినాదం న్యూస్)** మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నహాక సమావేశం ఈనెల 16న (మంగళవారం) సాయంత్రం 3 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బిఎల్ ఆర్ మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నల్గొండ ఇన్చార్జి మంత్రి, తుమ్మల నాగేశ్వరరావు, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, వైస్ పిఎసిఎస్ చైర్మన్ లు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, మాజీఉప సర్పంచ్లు, మాజీ వార్డు మెంబర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో సకాలంలో సమావేశానికి హాజరు కావాలన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇల్లందులో పర్యటించిన సింగరేణి డైరెక్టర్



**ఇల్లందు,ఏప్రిల్15(నినాదం న్యూస్):**సింగరేణి ఏరియా ఇల్లందులో సంస్థ డైరెక్టర్(ఇ%ఎ%యం) డి.సత్యనారాయణరావు సోమవారం పర్యటించారు.మొదటిగా జనరల్ మేనేజర్ కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఇంజినీర్ ఎంవీఎల్ నరసింహారావు ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించారు.అనంతరం అధికారులకు ఆరోగ్యం,కుటుంబ సంరక్షణ బాధ్యతను వివరించారు.అదేవిధంగా ఏరియా లోని 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను తనిఖీ చేసి విద్యుత్ ఉత్పత్తి,ప్లాంట్ నిర్వహణ,గ్రాస్ కటింగ్,మాడ్యులర్ క్లీనింగ్,ఇన్వర్టర్ రూమ్,బ్యాటరీ బ్యాంకు,ట్రాన్స్ ఫార్మర్,ట్రాన్స్ మిషన్ లైన్స్ పరిశీలించి సంభందిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏరియా జియం జాన్ ఆనంద్,ఎస్ ఓ టు డైరెక్టర్ కె వెంకటేశ్వరరావు,ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు,డిజియం(ఇ%ఎ%యం)విజయ శేకర్ బాబు,తదితరులు పాల్గొనారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్

**కాట్రపల్లి అర్వణపల్లి గ్రామాల అభివృద్ధి జర పట్టించుకోండి సార్**



**కేసముద్రం ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** అర్వణ పల్లి గ్రామం నుండి కాట్రపల్లి గ్రామం మీదుగా వయా గుండెంగా గ్రామం వరకు ప్రస్తుతం ఉన్న పంచాయతి రాజ్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలు ఏర్పడినందున ఈ రహదారిపై ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు సర్వీసులు తదితర వాహనాలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నందున ఈ ప్రాంత గ్రామాల ప్రజలు , ప్రజా రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ఇట్టి విషయాన్ని మనవి చేస్తూ .... ఇట్టి పంచాయతీ రాజ్ రోడ్డును ఐ ఆర్ అండ్ బి రోడ్డు శాఖకు మార్చాలని వినతి పత్రం అందజేస్తూ తద్వారా ఆర్ అండ్ బి నిధుల నుండి ఇట్టి రోడ్డును, అర్వణ పెల్లి గ్రామం నుండి కాట్రపల్లి గ్రామం మీదుగా గుండెంగా గ్రామం వరకు. ... నూతనంగా మంజూరి ఇప్పించి మరమ్మతులు చేపట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఇట్టి విషయమై ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి హామీ ఇస్తూ సానుకూలతను వ్యక్తపరిచారు.

## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి...**



**కోదాడ,ఏప్రిల్ 15(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి అని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సోమవారం అన్నారు. పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్లో ఈనెల 18న నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశ ప్రాంగణం డేగ బాబు ఫంక్షన్ హాల్ ను పరిశీలించి మాట్లాడారు. సన్నాహక సభకు వేలమంది కార్యకర్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారసీతయ్య, డేగ బాబు, వెంకటాచారి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం పోలీస్ కమిషనర్‌ను
# సత్కరించినముస్లిం సోదరులు



**ఖమ్మం, ఏప్రిల్15, (నినాదం న్యూస్):** ప్రశాంతవాతావరణంలో కొనసాగిన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినమస్జిద్ కమిటీల అధ్యక్షులు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకొని సహకారం అందించిన పోలీస్ కమిషనర్‌ని మస్జిద్ కమిటీలు సన్మానించారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రషీద్,అలీ ఖాన్, అఫ్సర్, అజీజ్,అబ్దుల్ రెహ్మాన్,అఫ్జల్,మన్నాన్, మహబూబ్,షరీఫ్, హకీమ్, ఫరీద్ ఖాద్రి, మదార్, హిదయతుల్లాసబ్, షాబుద్దీన్, బడేసాబ్, సలీమ్, ఇషాక్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన కోట కనకయ్య

### ప్రత్యేక అధికారి కోట కనకయ్య



**కేసముద్రం ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** స్థానిక గ్రామపంచాయతీ తాళ్ళపూస పల్లిలో ఫ్రీ ఫెయిర్ షాప్ (చౌక ధరల దుకాణాన్ని) సందర్శించడం జరిగింది. జిల్లా అధికారుల ఆదేశాలతో గ్రామంలో ఉన్న చౌక ధరల దుకాణంలో ఏ విధంగా పంపిణీ జరుగుతుందో పరిశీలించడం రికార్డుల వెరిఫికేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో తాళ్లపూసపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా నేను కోట కనకయ్య, గ్రామ కార్యదర్శి కోలా దర్గయ్య పాల్గొన్నారు. తదనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడికల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ స్పందన ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్లో రాజకీయ నేత డాన్స్!

## ఘటనపై ఎస్పి కిరణ్ ఖరే విచారణ...

## హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్ ఎస్ఐ విఆర్ కు బదిలీ..

మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఉదయం ఓ రాజకీయ పార్టీ నేత డాన్స్ చేసిన ఘటనలో పోలీస్‌స్టేషన్ ఇన్చార్జిగా ఉండి, విధి నిర్వహణలో అలసత్వం విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఈ ఘటనలో మహాదేవ్‌పూర్ SHO ప్రసాద్‌ను మహదేవ్పూర్ పిఎస్ నుండి (వెకెన్సీ రిజర్వు)కు బదిలీ చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్పీ, ప్రజల కోసం పనిచేయాల్సిన పోలీసులు తప్పు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహించొద్దని అన్నారు. ప్రజల్లో పోలీసు శాఖపై ప్రతిష్ఠ పెంచే విధంగా పనితీరు ఉండాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

# పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బందెల స్వామి



**పరకాల ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** పంకాల పట్టణ కేంద్రంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఒంటేరు రాజమౌళి అధ్యక్షతన బార్ అసోసియేషన్ ఎన్నికలకు సన్నద్ధం చేయడం జరిగింది. బార్ అసోసియేషన్ పోటికి సీనియర్ న్యాయవాది బందెల స్వామి మరియు సీనియర్ న్యాయవాది పెండేల భద్రయ్య పోటీకి దిగగా న్యాయవాదుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా బందెల స్వామి గెలుపొందడం జరిగింది. వీరి పదవి కాలం ఆరు నెలలు బార్ అసోసియేషన్ బాధ్యత వహించాలని మరో ఆరు నెలలు పెండేల భద్రయ్య అసోసియేషన్ బార్ అసోసియేషన్ బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందని న్యాయవాదుల సంఘం తెలియజేశారు. కార్యక్రమంలో పరకాల న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో వేసవి నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## సింగరేణి అధికారులతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 నినాదం న్యూస్):** భూపాలపల్లి పట్టణంలోని నీటి సమస్య ఉన్న వార్డుల్లో మునిసిపాలిటీ అధికారులతో కలిసి నీరు అందించడంలో తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మునిసిపాలిటీ మరియు సింగరేణి అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ త్రాగు నీరు సమస్య అధికంగా ఉన్న కాలనీ లను గుర్తించి గతంలో సింగరేణి పైప్ లైన్ ల ద్వారా నీటి సరఫరా చేసినట్టుగా ఈ రెండు నెలలు కూడా త్రాగు నీరు అందించాలని సింగరేణి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సింగరేణి అధికారులను ఆదేశించారు నీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తిన పైప్ లైన్ ద్వారా గోదావరి నీరును అందించుటకు మా తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అన్నారు పట్టణంలో ని కృష్ణకాలని, కారల్ మార్క్స్, కాలనిలో నీటి కొరత ఉన్నందున సింగరేణి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా అందించాలని కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, వెంకటేశ్వర్లు, సింగరేణి జి ఎం బళ్లారి శ్రీనివాస్,మునిసిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 నినాదం న్యూస్):** సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా పిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 11 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేయాలని, ఆయా సమస్యలపై చట్ట పరంగా తగిన చర్యలు ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.

# 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ: ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి. ఏప్రిల్ 15 (నినాదం న్యూస్)** ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు లిరిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, లిగుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటిని ప్రక్రియ చేపట్టబడుతుం దని ఆయన తెలిపారు. ఈ నెల 29 వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. లిఅభ్యర్థి కి రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని రకాల అనుమతుల కొరకు సువిధ సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు చేయాలని, దరఖాస్తు 48 గంటల ముందస్తుగా చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిఓ సత్యనారాయణ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఎస్పీ పార్టీ ప్రతినిధి బి. బాలరాజు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి వై. విక్రం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యులు వ్యాపార అభివృద్ధితో పాటు రాజకీయంగా ఎదగాలి

- తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా
- ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో గౌరవం
- ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మునీందర్ గుప్తా
- ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తాం
- ఎమ్మెల్సీ బోగ్గారపు దయానంద్
- అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం



**అల్వాల్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్) :** ఆర్యవైశ్యులు వ్యాపార అభివృద్ధి కాకుండా రాజకీయంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త చెప్పారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో, ప్రభుత్వంలో గౌరవం దక్కుతుందని, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గౌరిశెట్టి మునిందర్ అన్నారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ పేర్కొన్నారు. అల్వాల్ పట్టణ పరిధి అల్వాల్ హిల్స్ లో గల ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వ్యాపార అభివృద్ధితోపాటు, రాజకీయంగా ఎదగాలని, ఆర్యవైశ్యులు ఏ రాజకీయ పార్టీ నుండి నిలబడిన వారికి మద్దతు తెలపాలని ఆమె తెలిపారు. తమ అనుభవాలు వివరిస్తూ ఆర్యవైశ్యులను రాజకీయంగా ఎదగకుండా ఇతర ఉన్నత కులాల వాళ్ళు అనుగదొక్కుతారని, ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగేటప్పుడు మరో ఆర్యవైశ్య రాజకీయ పెద్దలు తమ మద్దతు తెలుపాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా ప్రోత్సహించాలని వారికి సూచించారు. తనను ఈ కార్యక్రమానికి పిలిచిన సన్మానాలు పూలదండలు పుస్తకచాలు వద్దని, పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్ లు అందజేయాలని కాల్వ సుజాత కోరారు కోరారు. గౌరిశెట్టి మునిందర్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో ప్రభుత్వంలో కూడా గౌరవం ఉంటుందని, ఏదైనా పని జరగాలంటే పదవులలో ఆర్యవైశ్యులు ఉంటేనే తగిన గౌరవం ఇస్తారని ఆయన వెల్లడించారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా అందరు కృషి చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే ప్రభుత్వం నుండి తమ వంతు సహాయ సహకారాలు పూర్తి అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీని శాలువాలతో సత్కరించి అభినందించారు. అల్వాల్ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా మంచాల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా గుండా జగ్గయ్య, కోశాధికారిగా ఉప్పల నరేందర్, ఉపాధ్యక్షులుగా ప్రొద్దుటూరి నాగేశ్వర్ రావు, నాగమల్లి మల్లేశం, పాలకుర్తి నరేష్, అమర శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గుమ్మడెల్లి లక్ష్మణ్, సహాయక కార్యదర్శులుగా తనుకు వేణుగోపాల్, గోలి వేణుగోపాల్, ఉప్పల వెంకట నారాయణ, కొమురవెల్లి రాజుకోశాధికారిగా తోట శివ, ఉప కోశాధికారి నీరెళ్ళ అశ్వత్థనారాయణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా చొక్కారపు భాస్కర్, మరుమముల సత్యనారాయణ, సోమ జగదీశ్, వుప్పల నరేందర్, గంగ మల్లేష్, రాయికంటి శ్రీనివాసులు, సోమిశెట్టి సుధాకర్, కాముని సంతోష్, సలహాదారులుగా ప్రొద్దుటూరి రాములు, పెద్ది రమేష్, కోటగిరి వెంకటేశం, ఎల్ వి సుబ్రమణ్యం, ప్రజా సంబంధాల అధికారిగా బచ్చు చంద్రశేఖర్, న్యాయ సలహాదారుగా రేణికుంట అరుణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేము సభ్యులందరి సహాయ సహకారాలతో ఉన్నతంగా పని చేస్తానని అధ్యక్షుడు మంచాల రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా, పూర్వ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చందా నాగభూషణం గుప్తా, గట్టు తిరుపతయ్య, దారం సతీష్, అల్వాల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిరిపురం ఆనంద్ బాబు, సంగం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



**మల్లాపూర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. గౌడ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జి గంగా రెడ్డి, గడ్డం నవీన్, నేవూరి శ్రీధర్, ఎల్క కమలాకర్, కోటగిరి ఆనంద్ గౌడ్, కొత్త దాంరాజ్ పల్లి గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## నాలాలపై అక్రమ కట్టడాలు



**అల్వాల్, ఏప్రిల్ 15( నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ పరిధి భూదేవి నగర్ లో నాలాపై అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కన నాలాకు ఆనుకొని నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడ్డప్పుడు నాలాలు నిండి వరద నీరు ఇళ్లలోకి చేరుతున్న విషయం అధికారులు తెలిసి కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు, వర్షాలు పడి వరదలు వచ్చినప్పుడు ఆదరా బాదర చేస్తారు కానీ నాళాలను ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏసీబీ వలలో మహిళా ఎస్సై



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( నినాదం న్యూస్ )**
కొమురం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సోమవారం రోజున లంచం తీసుకుంటూ మహిళా ఎస్సై రాజ్యలక్ష్మి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే జాతీయ రహదారి బూర్గుడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలోస్టేషన్ బెయిల్, వాహనం రిలీజ్ చేయడానికి మహిళా ఎస్సై 25 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి, పోలీస్ స్టేషన్లో లంచం డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి రమణమూర్తి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా కేతావత్ నిక్ జాన్ జన్మదిన వేడుకలు




**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా కద్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి తండా చెందిన కేతావత్ అనిత గోపి కుమారుడు నిక్ జాన్ మైసిగండి మైసమ్మ ఆలయం ఎదురుగా ఎస్ కే ప్యాలెస్లో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, మైసిగండి మైసమ్మ చైర్మన్ రామావత్ పాండు నాయక్, కేతావత్ గోపాల్, కేతావత్ బన్సీలాల్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం సెక్రెటరీ సభావాట్ యాదగిరి చౌహాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సభావాట్ లాల నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ మాజీ ఎంపీటీసీ సక్రి కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు

## మోయిసుజాతకి సన్మానం



**అల్వాల్, ఏప్రిల్ 15 ( నినాదం న్యూస్) :**
అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ మచ్చ బొల్లారం బిజెపి కార్యకర్తలు నాయకులు ఇటీవల రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మోయి సుజాత ఘనంగా సత్కరించారు. బిజెపి సీనియర్ నాయకులు ఓ బి సి మాజీ అధ్యక్షుడు దండగుల వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు ప్రధానమంత్రి మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని ప్రతి ఒక్కరిని గుర్తించి పదవులు కట్టబెడుతున్నారని వెంకటేష్ అన్నారు. ఇదివరకే పద్మిని నీ గుర్తించి రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమితులైనారన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కోకన్వీనర్ మల్లికార్జున గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ అజయ్ రెడ్డి ,మల్లికార్జున యాదవ్, ఆనంద్ ,పర్వతాలు, శివ, సుజాత సుదర్శిని, తిరుమల దేవి ,తదితరులు పాల్గొన్నారు.

# మదిలోని భావాలకు కుంచతో రంగులద్ది అందమైన రూపం ఇచ్చేది చిత్రకళ



**జమ్మికుంట, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):**
ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా సందర్భంగా సోమారం జమ్మికుంట లోని ప్రభు ఆర్ట్స్ ప్రదర్శనశాలలో ప్రముఖ చిత్రకారుడు ప్రభుతో పాటు తోటి కళాకారులంతా కలిసి నగర ప్రముఖుల మధ్య ఘనంగా ప్రపంచ కళా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.... చిత్రకళ అనేది చాలా పురాతనమైన గొప్ప కళ అనీ, చిత్రకళలో ప్రావీణ్యం సంపాదించాలంటే ఎంతో ఓపిక, అభ్యాసము, పట్టుదల అంకితభావం ఉండాలనీ అన్నారు. కళాకారులు తమ చిత్రాల ప్రదర్శన ద్వారా సామాన్యుల నుండి సంపన్నుల వరకు సంతోషాన్నీ, ఆహ్లాదాన్నీ పంచటమే కాకుండా జీవితాన్ని కొత్త కోణంలో చూపిస్తారని అన్నారు. కలలకు కుల మత భాష బేధాలు ఉండవని కుంచె నుండి జాలువారే ప్రతి రంగు ఒక దృశ్య కావ్యం అవుతుందని వారు అన్నారు. అంత సృజనాత్మకమైన కళను నేర్చుకొని జమ్మికుంట మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందిస్తున్న మన కళాకారులందరికీ నేటి ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా మరొక్కసారి ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందరూ కలిసి కేకును కత్తిరించి పంచుకున్నారు. కార్యక్రమంలో.... మానవ హక్కుల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య, భారత నాస్తిక సమాజం జీడి సారయ్య ,ఎస్ ఆర్ కె అధినేత మారుతి, దీకొండ రాజేందర్ ప్రముఖ చిత్రకారులు ప్రభు, భువనేశ్వర్ బ్రహ్మం,కమల్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా పార్టీల వ్యూహాలు

**ఖమ్మం ప్రతినిధి, నినాదం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల జోరును కొనసాగించే లక్ష్యంతో ముందుకు పోతున్న కాంగ్రెస్, ఖమ్మం సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు టిఆర్ఎస్ పార్టీ ప్రణాళికలు రచిస్తుంది. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో భద్రాచలం ఒక్క చోట మినహా మిగిలిన స్థానాల్లో పరాభవం పాలైన టిఆర్ఎస్ లోక్సభ ఎన్నికల్లో పూర్వ వైభవాన్ని తిరిగి సాధించే పనిలో పావులు కదుపుతోంది. ఖమ్మంలో తొలిసారి కాషాయ జెండా ఎగరవేసేందుకు బిజెపి అందరికంటే ముందుగా వ్యూహాలు పన్నుతోంది. పార్లమెంటు ఎన్నికలను టార్గెట్గా తీసుకొని ప్రధాన మూడు రాజకీయ పార్టీలు ముందుకు పోతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల పర్వానికి సమయం దగ్గర పడుతుండడంతో సమీక్షలు సమావేశాలతో కేడర్లకు దిశ నిర్దేశం చేసి ఎన్నికలకు కార్యోన్ముఖులను చేసే పనిలో పడ్డాయి. టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎంపీ అభ్యర్థులను ముందే ప్రకటించడంతో పార్లమెంట్ ఇన్చార్జీలు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనే బూతుల వారీగా నియోజకవర్గ కేంద్రాల్లో మీటింగ్లు పెడుతూ కేడర్లో నూతనోత్తేజం నింపుతున్నారు. ఖమ్మం పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు, బిజెపి అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు ప్రచారం కొనసాగిస్తున్నారు..

**సిట్టింగ్ చేజారకుండా.....**
**టిఆర్ఎస్ వ్యవహారచన.**

సిట్టింగ్ స్థానమైన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం లో గెలుపు కోసం టిఆర్ఎస్ సర్వశక్తులొడ్డుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయాన్ని మర్చిపోయి లోక్సభ ఎన్నికలకు సమాయత్తమయ్యేలా కేడర్ కు నాయకత్వం దిశ నిర్దేశం చేస్తుంది. అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు ను ప్రకటించిన పార్టీ అధినేత కేసిఆర్ ఆయన గెలుపు బాధ్యతలను జిల్లా నాయకత్వానికి అప్పగించారు. దీంతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య వీరయ్య, ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాల నిర్వహణలో నిమగ్నమయ్యారు.

**అసెంబ్లీ ఎన్నికల్లో కుదేలైన టిఆర్ఎస్....**

లోక్సభ ఎన్నికలకు వచ్చేసరికి ఓట్లు కొల్లగొట్టింది. 2014లో అసెంబ్లీ లోక్సభ ఎన్నికలు ఒకేసారి జరగడంతో రెండింటిలోనూ టిఆర్ఎస్ అపజయం మూటగట్టుకుంది 2018లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా ఉమ్మడి జిల్లాలో ఒకే సీటుకు పరిమితమైంది. ఆ తర్వాత 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థి రేణుక సౌదరిపై విజయం సాధించారు. ఆ తర్వాత బిఆర్ఎస్ బలం పుంజుకుంది. ఈసారి కూడా వేరువేరుగా ఎన్నికలు జరుగుతుండడ తో బి.ఆర్.ఎస్ అభ్యర్థి విజయం సాధిస్తారని ఆ పార్టీ నేతలు నమ్మకంగా ఉన్నారు.

**భిన్న పరిస్థితుల్లో ఎన్నికలు.....**

గత లోక్సభ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం బీఆర్ఎస్ కు భిన్నమైన పరిస్థితి నెలకొంది. గత రెండు ఎన్నికల్లోను ఉమ్మడి జిల్లాలో పరాజయం పాలైన రాష్ట్రంలో అధికారంలో ఉండడంతో టిఆర్ఎస్లోకి వలసలు కొనసాగాయి. ఇతర పార్టీలో విజయం సాధించిన ఎమ్మెల్యేలు టిఆర్ఎస్లోకి క్యూ కట్టారు. ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది ఏ క్షణంలో ఎవరు టిఆర్ఎస్ ని వీడతారో తెలియకుండా ఉంది. లోక్సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర విజయం కోసం ఆ పార్టీ నేతలు ఏకమయ్యారు కొద్దిరోజుల క్రితం ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో పార్టీ అధినేత కేసిఆర్ సమావేశమై నామా గెలుపు బాధ్యతను అప్పగించారు. అప్పటినుంచి పార్టీ నాయకులు లోక్సభ పరిధిలోనే ఏడు నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ కేడర్ తో మమేకమవుతున్నారు. అభ్యర్థి నామాతో పాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య వీరయ్య విస్తృతంగా పర్యటిస్తూ కేడర్ లో స్థైర్యాన్ని నింపేలా సన్న హక భేటీలను ఉపయోగించుకుంటున్నారు. ఇక మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సైతం లోకసభ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడంతో త్వరలోనే ఉమ్మడి కంభంలోనూ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా సరాబు సంతోష్ ప్రమాణ స్వీకారం



**మహేశ్వరం, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
లాల్ దర్వాజా గౌలిపుర ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా సరాబు సంతోష్ కుమార్ ప్రమాణ స్వీకారం ఈరోజు ఉదయం 11 గంటలకు కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ భవనం గౌలిపురాలో లో నిర్వహించడమైనది ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ షరాబు లక్ష్మణ్ గుప్త నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించినారు గత అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్త గారిచే కొత్త అధ్యక్షులుకి పదవి బాధ్యతలు అప్పగించడమైనది కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు సరాబు సంతోష్ కుమార్ తన కొత్త కార్యవర్గాన్ని నియామకం చేసినారు ప్రధాన కార్యదర్శిగా గుబ్బ శ్రీనివాస్ కోశాధికారిగా పడకండి వెంకటేష్ వైస్ ప్రెసిడెంట్ అడ్మిన్ గా ఇరుకుల బిక్షపతి గుప్తా అదరపు ప్రధాన కార్యదర్శి గా కోల్కూర్ నరసింహులు గుప్తా సహాయ కోశాధికారిగా బలుస రవికుమార్ గుప్తా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముక్క శేఖర్ గుప్తా పి ఆర్ ఓ గా సరాబు ఉదయ్ భాస్కర్ గుప్తా గ్రీటింగ్ కమిటీ చైర్మన్గా బెజుగం చంద్రమోహన్ గుప్త గార్లను నియమించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ శివానందగిరి స్వామి వారు రామదూత ఆశ్రమం ఆమనగల్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ శ్రీ బొగ్గారం దయానంద్ గుప్తా మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కోలేటి దామోదర్ గుప్తా మరియు చికోటి ప్రవీణ్ కుమార్ సంఘ సేవకులు హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ అల్లాడి నాగభూషణం గుప్తా కాసెట్టి పాండు గుప్తా రెడ్డి శెట్టి చంద్రశేఖర రావు మరియు మేడం దయాకర్ గుప్తా మరియు సంఘ మాజీ అధ్యక్షులు ఛీలా రాములు గుప్త సరాబు విశ్వేశ్వరయ్య గుప్తా గుగ్గిళ్ళ అశోక్ కుమార్ గుప్తా కండే రామలింగం గుప్త కొర్వి వెంకటేష గుప్త ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీరామ్ కోటయ్య గుప్తా మరియు ఈ కార్యక్రమానికి మాస్టర్ ఆఫ్ సెర్మని శ్రీ కూన వెంకట గోపాలకృష్ణ శ్రీ దేవత శ్రీనివాస్ గుప్తా గారు నిర్వహించారు సుమారు 300 మంది సంఘ సభ్యులు సమక్షంలో నిర్వహించడమైంది.

## ఏసీబీకి చిక్కిన ఆర్టీసీ డిపో మేనేజర్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పరిధిలో సోమవారం రోజున స్థానిక మన్విత హెూటల్ లో డబ్బులు తీసుకుంటుండగా ఏసిబికి చిక్కిన సంఘటన చోటు చేసుకుంది. హుజూరాబాద్ డిపోకు చెందిన డ్రైవర్ తాడికొండ రవీందర్ కు డిపో మేనేజర్ శ్రీకాంత్ చార్జి మెమో ఇచ్చాడు. చార్జి మెమో ఎత్తేయడానికి రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. రూ. 10 వేలు ఇచ్చినప్పటికీ మిగతా డబ్బుల కోసం డిమాండ్ చేయగా విసుగు చెంది డ్రైవర్ రవీందర్ ఏసీబీని ఆశ్రయించాడు. ఇవాళ రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా హుజూరాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ ని రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో అధికారులు పట్టుకున్నారు.

## గట్లనర్సింగా పూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**భీమదేవరపల్లి ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరంలో రెడ్ క్రాస్ వైద్యులు డాక్టర్ టి. మదన్మోహన్ రావు,డాక్టర్ మహమ్మద్ మసూద్ లు వృద్ధులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సుమారు 134 మంది వృద్ధులకు షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊసకోయిల ప్రకాష్, మేకల వెంకన్న, పొన్నాల మురళి, జక్కోజు నరసింహ చారి, నేతుల మోహన్, గజ్జల రమేష్, గొల్లపల్లి రవీందర్, పోగుల శ్రీకాంత్, చిట్యాలి అనిల్, సిద్ధమల్ల వెంకటేష్, బొల్లి సుమన్, అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి రాజకుమార్, కొమ్ముల రవీందర్ పాల్గొన్నారు.

## ఈటలను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 15(నినాదం న్యూస్):**
వినాయక్ నగర్ డివిజన్ లాల్వానీ నగర్ లోని బూత్ నెంబర్ 122 లో సోమవారం వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి

# భారతీయ జనతా పార్టీకి ఓటు వేయండి





### - ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**సిర్పూర్,ఏప్రిల్15(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు.కాగజ్ నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్ లో సోమవారం భారతీయ జనతా పార్టీ బూత్ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఇదివరకే జిల్లాలో ఒక జాతీయ రహదారి పూర్తి అయిందని, మరో జాతీయ రహదారి మంజూరైందన్నారు. నియోజకవర్గంలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాలంటే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోడెం నాగేష్ కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి గోడెం నగేష్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలిపి ఓటు వేయాలని కోరారు. మోడీ ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని, జాతీయ రహదారులు, రైల్వేల అభివృద్ధికి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తో కలిసి పనిచేస్తానన్నారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు తనకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, భాజపా జిల్లా అధ్యక్షులు డా కొత్తపల్లి శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ చిట్యాల సుహాసిని రెడ్డి, అల్జాపూర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు గోలెం వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వలుపదాసు శ్రీదేవి, చిప్ప మౌనిక, వివిధ మండలాల అధ్యక్షులు, భూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి బీఎస్పీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తోట వెంకటేష్



**సుల్తానాబాద్ ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** బిఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుల్తానాబాద్ పట్టణ చెందిన తోట వెంకటేష్ సోమవారం మా జీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే దాస రి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే దాసరి మనో హర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు.వచ్చే పార్ల మెంటు ఎన్నికల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారని మ న అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త పనిచేయా లని పిలుపునిచ్చారు, బిఆర్ఎస్ పాలనలో అభి వృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటు లోకి వచ్చాయని కాంగ్రెస్ పాలనలో పథకాలకు పాతర వేసి ప్రజలను ఇబ్బందులకు చేస్తున్నార ని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పి టిఆర్ఎస్ పార్టీకి ప ట్టం కట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వెంకటేష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విజయానికి కష్టపడి పని చేస్తా మన్నారు. టిఆర్ఎస్ పార్టీ విధివిధానాల నుంచి మళ్ళీ పార్టీలోకి చేయడం జరి గింది అన్నారు. పా ర్టీలో చేరిన వెంక టేష్ ను పలువురు అభినందిం చారు.

### కాంగ్రెస్‌లో చేరిన జిల్లా ఆర్యవైశ్య సంఘ

## మహిళా అధ్యక్షురాలు అపర్ణ సురేష్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షురాలు పల్ల అపర్ణ మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్ సోమవారం పెద్దపల్లి లో జరిగిన స మావేశంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమ క్షంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో జడ్పి టిసి మినుపాలస్వరూప ప్ర కాష్ రావు,మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రా జమల్లు,వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ,కాంగ్రె స్ శ్రేణులు మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్యగౌ డ్,పట్టణ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్, పిఎసిఎ స్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కుమార్ కిషోర్,స్థానిక కౌన్సిలర్లు,కాంగ్రెస్ శ్రేణులు నాయకులు పాల్గొ న్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో రైతులకు

## సదుపాయాలు కల్పించాలి



**చింతపల్లి, ఏప్రిల్ 15 ( నినాదం న్యూస్)** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుం డా సదుపా యాలు కల్పించాలని ఆర్డీవో బి. శ్రీరాములు ఆదేశించారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వరుస నెంబరు ప్రకారం తూకాలు వేయాలని ,తూకాల్లో ఎలాంటి మోసాలు లేకుండా చూడాలని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులకు మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు.

### భాజపాలో చేరిన బీఎస్పీ, బిఆర్ఎస్ నాయకులు



**సిర్పూర్, ఏప్రిల్15(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్ లో సోమవారం భారతీయ జనతా పార్టీ బూత్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. బిఎస్పీ మరియు బిఆర్ఎస్ నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు . కౌటాల మండలం కన్నేపల్లి ఎంపిటిసి దుర్గం మోతీరాం, గుండాయిపేట మాజీ సర్పంచ్ దుర్గం యశ్వంత్, సోమిని మాజీ సర్పంచ్ లింగాల శంకరయ్య, బోధంపల్లి మాజీ సర్పంచ్ బుర్సా నాగయ్య, కాగజ్ నగర్ బెంగాలీ క్యాంపునకు చెందిన బబ్లు మేస్త్రి, ఎల్కపల్లి, లోడ్పల్లి గ్రామ నాయకులు వారి అనుచర గణంతో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరారు.వారికి భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ గోడం నాగేష్, సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ భాజపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

**మంథని ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** సీతంపేట బ్రిడ్జి వద్ద ఇసుక క్వారీలపై దౌర్జన్యం చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని తీర్థాల కొమురెల్లి మంథని పోలీసులకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. మంథని నుండి ఖమ్మం పల్లికి వెళ్లే దారిలో గాజునవేణి అరుణ్ అనే వ్యక్తి బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా వసూలు చేస్తూ రహదారిపై ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## క్రీడలతో ఉజ్వల భవిత

### -మాజీ సర్పంచ్ డాక్టర్ అయిలరమేష్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్):** నేటి సమాజంలో విద్యార్థులు విద్యతోపాటు క్రీడ లో రాణించాలని,ఉజ్వల భవిష్యత్తు ఉంటుంద ని మాజీ సర్పంచ్ డాక్టర్ అయిల రమేష్,మాజీ వార్డు సభ్యుడు అమీరిశెట్టి తిరుపతి క్రీడాకారు లకు పిలుపునిచ్చారు.ఈ మేరకు డాక్టర్ అంబే ద్కర్ కప్ పోటీలు సౌత్ ఇండియా కరాటే,కుంగ్ ఫుఛాంపియన్షిప్ 2024 హైదరాబాద్లో నిర్వహిం చారు. ఈ పోటీల్లో సుల్తానాబాద్ చెందిన కరాటే క్రీడాకారులు హర్షవర్ధన్, రిషి వర్ధన్, హన్విక, అ ద్విక్, శ్రీహన్, అభినయ్లు తమ తమ నైపుణ్యా న్ని ప్రదర్శించి బంగారు పథకాలు సాధించారు. వివిధ భాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు మా జీ సర్పంచ్ ఐలరమేష్,మాజీ వార్డు సభ్యులు అ మ్మిరి శెట్టి తిరుపతి,వాకర్ అసోసియేషన్ ప్రధా న కార్య దర్శి మంద శ్రీనివాస్ గౌడ్ లు బంగారు పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వా కర్స్ చకిలం సత్యనారాయణ,సామల హరికృష్ణ, మాజీ ఎంపిటిసి సురేష్,అడ్వకేట్ శివ,విజయ్ కుమార్, రమేష్, పల్ల శ్రీనివాస్,వేణు,శ్రీకాంత్ , ప్రశాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓబీసీ సెల్ పార్లమెంటు సంయుక్త సమన్వయకర్తగా

# పులి ఆంజనేయులు గౌడ్ నియామకం

కరీంనగర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్ ): రానున్న లోక్సభ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి విజయమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ రాష్ట్రంలోని పార్లమెంట్ నియోజకవ ర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పక్షాన సమన్వయక ర్తలను నియమించడం జరిగింది, ఇందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి బీసీ సెల్ సంయుక్త సమన్వయకర్తగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడైన పులి ఆంజనేయులు గౌడ్



ని నియమించడం జరిగింది. వీరు నియోజకవర్గంలో బీసీ ఓటర్లను ఆకర్షించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు జరిగిన మేలును కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఇస్తున్న ప్రాధాన్యతను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా అమలు చేయనున్న హామీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో పాటు కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణానికి పాటుపడతానని మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తానని టిఆర్ఎస్ బిజెపి రాక్షస పాలనపై ఆలు పెరుగని పోరాటం చేస్తానని పులి ఆంజనేయులు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి డా.కవ్వంపల్లి సత్యనారాయణ , ఓబీసీ సెల్ పీసీసీ ప్రెసిడెంట్ నూతి శ్రీకాంత్ గౌడ్ ,వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్ , హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణవ్ కి , పులి ఆంజనేయులు గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి శ్రేణుల దుష్ప్రచారంపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్ ) కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గంలో బిజెపి నేతలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తూ ముద్రించిన కరపత్రా లను పంపిణీ చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న విషయమై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నేడు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమట రెడ్డి పద్మాకర్ రెడ్డి నేతృత్వంలోని ఒక బృందం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి కి ఫిర్యాదు చేయడం జరిగింది. కర్ణాటక రాష్ట్రంలో అధికా రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రజా తీర్పుతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీపై ఉద్దేశపూర్వకంగా కొంతమంది బిజెపి నేతలు ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాలలో, గ్రామాలలో కాంగ్రెస్



పార్టీ పట్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కరపత్రాలను ముద్రించి బిజెపి తరఫున ఓటు అభ్యర్థి చేస్తున్నట్లుగా, ముఖ్యంగా కరీంనగర్ పట్టణంలో కరీంనగర్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కొంతమంది మార్వాడీ వ్యాపారులు తమ వద్దకు వస్తున్న వినియోగదారులకు ఈ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లుగా మాకు విశ్వసనీయ సమాచారం అందినది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలలో ఇప్పటికే 4 గ్యారంటీలను అమలుపరుచగా, ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకొని మిగతా 2 గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ చట్టానికి లోబడి ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడం లేదని, బిజెపి పార్టీ శ్రేణులు ఈ విధంగా ప్రచారం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని, కావున ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఈ విధంగా బిజెపి శ్రేణులు చేస్తున్న దుష్ప్రచారం పై, వారికి సహకరిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి రాసిన ఫిర్యాదు లేఖను కలెక్టరేట్ లోని ఎన్నికల అధికారికి అందజేయడం జరిగింది.

## కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం

# బోయిన్పల్లి వినోద్‌కుమార్‌ని గెలిపించండి

**-డాక్టర్ మాధవి**

**కార్మికులకు విజ్ఞప్తి**

కరీంనగర్, ఏప్రిల్ 15 (నినాదం న్యూస్ ): ఉపాధి కార్మికులకు వేతనాలు రాక సౌకర్యాలు ఏర్పాటు చేయక చాలీ చాలని కూలీలతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ బతుకుదెరువు కోసం తమ కుటుంబాన్ని పోషించడం కోసం ఉపాధి హామీ కార్మికులుగా పనిచేస్తున్నారని ఈ కార్మికుల సమస్యలను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని అందుకోసమే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కార్మిక హక్కులను సాధించాలంటే కార్మికుల పక్షపాతి అయిన బోయిన్పల్లి వినోద్ కుమార్ లాంటి నాయకుని గెలిపించుకోవాలని ఈరోజు ఎలగందుల గ్రామంలో ఖాజీపూర్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ



కార్మికుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వినోద్ కుమార్ గెలిపించాలని వారి సతీమణి డాక్టర్ మాధవి విజ్ఞప్తి చేశారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే వారం, వారం వేయవలసిన వేతనాలను ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తుందని దానిని ప్రశ్నించవలసిన గెలిచిన పార్లమెంటు సభ్యులు మాట్లాడకుండా కార్మికులంటే తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని నాడు ఎంపీగా గెలిచిన వినోద్ కుమార్ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి పార్లమెంట్లో ప్రసంగించి కార్మికుల అండగా నిలబడ్డారని అన్నారు.కరీంనగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన ఎంపీ ఎవరైనా ఉన్నారంటే అది వినోద్ కుమార్ అని వారు చేసిన పద్మ నగర్ నుండి ఓద్యారాం వరకు డబుల్ రోడ్డు సెంటర్ లైటింగ్ పద్మ నగర్ నుండి ఎలగందులకు పాత రోడ్డును పునర్నిర్మాణం. స్మార్ట్ సిటీకి 1000 కోట్లు ఐటీ టవర్ తీగల వంతెన,జాతీయ రహదారులు మనోహరాబాద్ టు కొత్తపల్లి రైల్వే లైన్ వేయడానికి కోట్ల రూపాయలు తీసుకువచ్చిన నాయకుడు వినోద్ కుమార్ అని దానివల్ల ఈరోజు కొత్తపెల్లి మండలంలోని ఉన్న అన్ని గ్రామాలకు అది ఎంతో దోహద పడిందని అలాంటి వ్యక్తిని 2019లో ఓడగొట్టారని గెలిచిన ఎంపీ ఏ ఒక్క రూపాయి కూడా తీసుకురాకుండా ఏనాడు గ్రామాలకు రాకుండా ఉన్న వారికి ఓటు వేయకుండా ప్రజల కోసం పనిచేసే నాయకునికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక హామీలిచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు ప్రజలను విస్మరించి ప్రజా సంక్షేమాన్ని గాల్లో వదిలేసి పదవుల కోసం పాకులాడుతుందన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎస్పి కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాలకు సురక్షిత మంచినీరు అందించడానికి ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసుల సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, పోలీసు అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో రాణించాలని, ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, డిపిఓ ఏఓ ఫర్హానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, రిజర్వు ఇన్స్పెక్టర్లు కిరణ్, రత్నం, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా కోడూరి పరశురాం గౌడ్

**కరీంనగర్, ఏప్రిల్ 15(నినాదం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తారక హోటల్ లో నిర్వహించిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షులు వీరగోని పెంటయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల సంఘం ద్వారా



జరిగిన పోరాట కార్యక్రమాలు సర్వాయి పాపన్న గుట్టల శ్రేణిని , గ్రానైట్ క్వారీల బారిన పడకుండా కాపాడిన పోరాటాలను తొలి వెలుగు ప్రజాస్వామిక విప్లవ వీరుడు సర్వాయి పాపన్న చరిత్రను ప్రజల్లోకి తీసుకు వెళ్లిన విధానంపై వేదిక సమర్పించారు. అనంతరం సభ్య సమావేశంలో కోడూరి పరుశురాం గౌడ్ ని సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,గీతా కార్మికుల ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ మూకులను ప్రభుత్వం ద్వారా అందేలా చూస్తానని , ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్పత్రి ఖర్చు లకు 50 వేల రూపాయల చొప్పున మరణించిన వ్యక్తులకు దహన సంస్కారాల కత్తి 25వేల రూపాయలు , సొసైటీ కి ఐదు ఎకరాల భూమితో పాటు సర్వాయి పాపన్న పేరు మీద భవనం నిర్మించడానికి ప్రభుత్వం ద్వారా మంజూరుకు కృషి చేస్తానని వారు తెలిపారు. అనంతరం సర్వాయి పాపన్న సభ్యులు శాలువాతో పూల బొకేతో అభినందించారు. ఈ సమావేశంలో సింగం సత్తయ్య గౌడ్, కలర్ సత్తన్న గౌడ్ , మల్లేశం గౌడ్ , బుచ్చమన్నాగౌడ్ , కర్ర్యూజ తిరుపతి గౌడ్ , రాజేశ్వర్ గౌడ్, సుధ గోని శ్రీనివాస్ గౌడ్ , శేఖర్ గౌడ్, తాళ్లపల్లి లింగన్న గౌడ్ పలు గీతా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## టీ కేఫ్‌ని సందర్శించిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి ఏప్రియల్ 15( నినాదం న్యూస్) :** సత్తుపల్లి శాసనసభ్యురాలున్ మట్టా రాగమయి దయానంద్ టీ కేఫ్ ని సందర్శించారు. పెనుబల్లి మండల పర్యటనలో భాగంగా రాగమయి దయానంద్ వి.యం బంజర్ రింగ్ సెంటర్లో నినాదం పత్రిక జిల్లా ఇంచార్జి, సత్తుపల్లి టీ టైమ్ యజమాని స్వర్గీయ బోయినపల్లి రాజ్ కుమార్ సతీమణి జ్యోతి రాజ్ కుమార్ నూతనంగా ప్రారంభించిన రెండవ బ్రాంచి టీ కేఫ్ సందర్శించి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీ కేఫ్ లో లభించే పలు రకాల శీతల పానీయాల పలు రకాల టీ లను, తినుబండారాల వస్తువులను నాణ్యతను అడిగి వివరాలను తెలుసుకున్నారు. రాజకుమార్ తో ఎమ్మెల్యే రాగమయి దంపతులకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని రాజకుమార్ అకాల మరణం పట్ల భార్య జ్యోతి కి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం టీ కేఫ్ నిర్వాహకులైన జ్యోతి రాజ్ కుమార్, వెల్లంకి రాంబాబు ఎమ్మెల్యే రాక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... ఎమ్మెల్యే రాగమయి తో పాటు కాంగ్రెస్ నాయకులకు తేనేటి విందు అందించారు.పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.